Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...

11వ వార్షికోత్సవం 2016 - 2026 మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఆదివారం 06/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## 12వ పీఆర్‌సీ ఏర్పాటుకు సీఎం అంగీకారం

▶▶| సంబరాల్లో ఉద్యోగ సంఘాలు



**టి మీడియా ,సెప్టెంబర్ 5 , ఉండవల్లి :**
ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు అందించారు. ఆర్థికంగా ఊరటనిచ్చే పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రెండు డీఏలను అక్టోబర్? 1 నుంచి చెల్లించడంతో పాటు పీఆర్?సీ ఛైర్మన్ నియామకానికి సీఎం అంగీకరించారు. ఒక సరెండర్ లీవ్, పోలీసులకు అదనంగా మరో సరెండర్ లీవ్ బకాయిల చెల్లింపునకు సరేనన్నారు. పెన్షనర్లకు అదనపు క్వాంటం ఆఫ్ పెన్షన్, ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌ను క్రమబద్ధీకరించేందుకు నిర్ణయాలు తీసుకున్నారు. సీఎం నిర్ణయాల పట్ల ఉద్యోగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలియజేశాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గుర్తింపు పొందిన 11 ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని భేటీలో ఉద్యోగ సంఘాల నేతలకు సీఎం వివరించారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్న సీఎం గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు.

# సీట్లు పెరిగితే 117



▶▶| ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం

▶▶| నకిరేకల్ బహిరంగ సభలో సీఎం రేవంత్

**టి మీడియా ,సెప్టెంబర్ 5 , నకిరేకల్ :**
ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్?ఎస్ అధినేత కేసీఆర్?కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్దిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్దిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**బావ, బామ్మర్ది ఏడుస్తున్నారు**

ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. (మిగతా 2లో)

# మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

▶▶| నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు

**టి మీడియా ,సెప్టెంబర్ 5 , ఢిల్లీ బ్యూరో :**
ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అయితే ప్రస్తుతం విశ్వసనీయత సంక్షోభం మీడియా రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యగా మారిందని వ్యాఖ్యానించారు. అన్ని రంగాల్లోనూ క్రెడిబిలిటీ తగ్గుతున్నప్పటికీ, మీడియా రంగంలోనే ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోందని స్పష్టం చేశారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఐఐఎం నాగ్‌పూర్ మీడియా కాన్‌క్లేవ్ 2026లో 'మీడియా, లీడర్‌షిప్ అండ్ ది న్యూ వరల్డ్ ఆర్డర్' అనే థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎడిటర్ ఇన్ చీఫ్ విజయ్ జోషి, బిజినెస్ స్టాండర్డ్ ఎడిటోరియల్ డైరెక్టర్ ఏకే భట్టాచార్య, బ్లిట్జ్ ఇండియా మీడియా గ్రూప్ ఛైర్మన్, ఎడిటర్ ఇన్ చీఫ్ దీపక్ ద్వివేది తదితరులు హాజరయ్యారు.



**ప్రజాస్వామ్యానికి మీడియా, న్యాయవ్యవస్థ కీలకం**

భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి లాంటిదని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని గడ్కరీ అన్నారు. ప్రజాస్వామ్యంలో మంచి మార్పు రావాలంటే దాని కీలక వ్యవస్థలు సమర్థంగా పనిచేయాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలోని నాలుగు స్తంభాలైన శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, మీడియా తమ బాధ్యతల్ని చక్కగా నిర్వర్తించాలి. ప్రజాస్వామ్యం పురోగతికి, అభివృద్ధికి స్వతంత్ర, నిష్పక్షపాత న్యాయవ్యవస్థతో పాటు స్వతంత్ర మీడియా కూడా అవసరమని అప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని గడ్కరీ పేర్కొన్నారు.

**రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమే**

ప్రజాస్వామ్యానికి రాజకీయాలు, రాజకీయ పార్టీలు అతిపెద్ద బలమని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే రాజకీయాల్లో అభిప్రాయ భేదాలు, సిద్ధాంతపరమైన విభేదాలు ఉండటం సహజమేనని గడ్కరీ చెప్పారు. 'ఒక వ్యక్తి లేదా పార్టీ తాను నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి సామాజిక, ఆర్థిక, విద్య సహా పలు అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచడం కూడా అవసరమే. ప్రజలకు ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన ఉండటంతో పాటు వాటి పట్ల నిబద్ధత కలిగి ఉండటం కూడా చాలా ముఖ్యం' అని గడ్కరీ స్పష్టం చేశారు.

**మీడియా క్రెడిబిలిటీనే బాగా పడిపోయింది**

21వ శతాబ్దంలో ఏ రంగానికైనా విశ్వసనీయత, మంచి పేరు (గుడ్‌విల్), నిజాయతీనే అతిపెద్ద పెట్టుబడులు అని గడ్కరీ పేర్కొన్నారు. అన్ని రంగాల్లో క్రెడిబిలిటీ కొంత తగ్గిందని, కానీ మీడియాలో మాత్రం విశ్వసనీయత చాలా ఎక్కువగా పడిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఇక్కడ అన్ని మీడియా సంస్థలు తమ విశ్వసనీయత కోల్పోయాయని తాను చెప్పట్లేదని స్పష్టం చేశారు. మీడియా తన విశ్వసనీయతను తిరిగి ఎలా సాధించాలనే దానిపై ఆలోచించాల్సిన అవసరం ఉందని గడ్కరీ సూచించారు. గతంలో కొన్ని పత్రికలు సహా మీడియా సంస్థలు ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో తామే నిర్ణయించగలమన్న స్థాయిలో మాట్లాడేవని గడ్కరీ (మిగతా 2లో)

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు



▶▶| 8 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు దుర్మరణం

**టి మీడియా ,సెప్టెంబర్ 5 ,ఢిల్లీ బ్యూరో :**
కేరళంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఎనిమిది మంది కుటుంబాల్లో విషాదం నింపింది. త్రిస్సూర్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఓ కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయి లారీ కిందికి చొచ్చుకుపోయింది. మృతులంతా తమిళనాడుకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు.

**అర్ధరాత్రి ఘోరం**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కైపమంగళం సమీపంలోని పనంబిక్కున్ను సెంటర్ వద్ద శుక్రవారం రాత్రి 11.40 గంటల సమయంలో ప్రమాదం జరిగింది. గురువాయూర్ వైపు నుంచి కొడుంగల్లూర్ దిశగా ఓ కారు వెళ్తోంది. ఈ క్రమంలో జాతీయ రహదారిపై నిలిపి ఉంచిన ఓ సరుకు రవాణా లారీని కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. కారు అత్యంత వేగంతో రావడంతో ఢీకొన్న సమయంలో భారీ శబ్దం వినిపించింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం లారీ కిందికి పూర్తిగా చొచ్చుకుపోయింది. వాహనం నుజ్జునుజ్జయిపోవడంతో అందులో ఉన్నవారు బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు, అగ్నిమాపక-రక్షణ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి కారును వాహన పరికరాలతో కట్ చేసి మృతదేహాలను బయటకు తీశారు.

**ఆరుగురు అక్కడికక్కడే మృతి**

ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా (మిగతా 2లో)

# సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు



▶▶| అధికారులకు కీలక సూచనలు

**టి మీడియా ,సెప్టెంబర్ 5 , హైదరాబాద్ బ్యూరో :**
సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక (మిగతా 2లో)

# భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకువచ్చారు

▶▶| కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**టి మీడియా ,సెప్టెంబర్ 5 , హైదరాబాద్ బ్యూరో :**
భూములు దోచుకోవడానికే రాష్ట్ర ప్రభుత్వం 22ఏను తీసుకువచ్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిరిగానే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సైతం భూములను అమ్ముతున్నారని మండిపడ్డారు. నిషేధిత భూసమస్యలపై ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీఎల్పీ మహాధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో పాల్గొన్న కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చి దోచుకుంటోందని విమర్శించారు. 22ఏ కింద తమ భూములు ఉన్నాయని చాలామందికి తెలియదన్నారు. రాష్ట్రాన్ని (మిగతా 2లో)



# నాదీ గవర్నమెంట్ స్కూలే

▶▶| భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులే

▶▶| సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా ,సెప్టెంబర్ 5 , హైదరాబాద్ బ్యూరో :**
తల్లిదండ్రులతో పాటు సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు తరగతి గదిలోని ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందన్నారు. విద్యాశాఖ జాతీయ సగటులో తెలంగాణ 17వ స్థానానికి చేరుకుందన్న సీఎం, తెలంగాణలో 88 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని గుర్తు చేశారు. (మిగతా 2లో)



# మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

(మొదటి పేజీ తరువాయి)
తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అయితే సోషల్ మీడియా రాకతో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని అన్నారు.
మీడియాతో పాటు రాజకీయాల్లో కూడా విశ్వసనీయత సంక్షోభం ఉందని పేర్కొన్న గడ్కరీ, అన్ని రంగాల్లోనూ సమస్య ఉన్నప్పటికీ మీడియా రంగంలో క్రెడిబిలిటీ సంక్షోభమే అతిపెద్ద సమస్య అని అభిప్రాయపడ్డారు. అందుకే దీనిని తిరిగి తెచ్చుకునేందుకు జర్నలిస్టులు ప్రజలు, సమాజం, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వార్తలు రాయాలని గడ్కరీ సూచించారు. జర్నలిజంలో నాణ్యతతో పాటు వృత్తి విలువలను కాపాడుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో తమ విశ్వసనీయతను కాపాడుకుంటూ, వృత్తి ప్రాథమిక విలువలను గౌరవించే మీడియా సంస్థలు, జర్నలిస్టులే నిలదొక్కుకుంటారని గడ్కరీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, సామాజిక న్యాయం, జాతీయ ప్రయోజనాలను కాపాడటం, ప్రజలకు వాస్తవ సమాచారం చేరవేయడం వంటి అంశాలపై మీడియా దృష్టి పెట్టాలని సూచించారు. ఇవన్నీ భారత్‌ను విశ్వగురుగా ఎదిగేందుకు దోహదపడతాయని గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన ఐఐఎం నాగ్‌పూర్ డైరెక్టర్ డాక్టర్ భీమరాయ మెట్రి– దేశ అభివృద్ధిలో నేటి యువత కీలక పాత్ర పోషించనుందని అన్నారు.

# నాదీ గవర్నమెంట్ స్కూలే

(మొదటి పేజీ తరువాయి)
ఉపాధ్యాయులపై నమ్మకంతోనే ఇది సాధ్యమైందన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొడంగల్ ప్రభుత్వ జూనియర్? కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ వేడుకల్లో సీఎం ఈ మేరకు మాట్లాడారు.
ఈ సందర్భంగా విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకువస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఇటీవల ఇందిరా పార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేస్తే బాధ కలిగిందన్న రేవంత్? రెడ్డి, చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను తాను పూర్తి చేశానన్నారు. టీచర్ల బదిలీల విషయంలో కూడా చాలా జాగ్రత్తగా ఉన్నానని, 315 జీవో ద్వారా చాలా సమస్యలు పరిష్కరించామని తెలిపారు. ప్రతినెల ఒకటో తేదీనే జీతాలు అందిస్తున్నామన్న ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్య కూడా పరిష్కరించామని గుర్తు చేశారు.

**2 ఏళ్లు టైమ్ ఇవ్వండి**

ఈ క్రమంలోనే తెలంగాణలో ఒక్క కుటుంబమే రూ.7.50 లక్షల కోట్లు అప్పు చేసిందన్న సీఎం, 90 రోజుల్లోనే రూ.6 వేల కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించామన్నారు. విదేశాల్లో ఉన్న విద్యా విధానాన్ని పరిశీలించాలని టీచర్లను విదేశాలకు పంపామని, ఉపాధ్యాయుల సేవలను తక్కువ చేసి చూడాల్సిన అవసరం తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్న సీఎం, ఉపాధ్యాయులు 2 ఏళ్లు తనకు సమయం ఇస్తే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**ఆ ప్రచారాన్ని నమ్మొద్దు**

పాలిటెక్నిక్ విద్యా విధానంలో ఎలాంటి మార్పులు చేయట్లేదని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విషయంలో జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. ఉపాధ్యాయులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేయాలని చూస్తున్నారన్న రేవంత్? రెడ్డి, అలాంటి వారి ట్రాప్?లో పడొద్దని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు మనమంతా పునరంకితమవుదామని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి, ఉపాధ్యాయుల బాధ్యత తాను చూసుకుంటానని, విద్యార్థుల బాధ్యత టీచర్లు చూసుకోవాలని సూచించారు.

**'సర్'తో ఓట్లు తొలగించే కుట్ర**

అంతకుముందు కొడంగల్ నివాసంలో కార్యకర్తలు, స్థానిక నాయకులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వం సర్ పేరుతో ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. తెలంగాణలో ఓట్లను తొలగించి దొంగ దెబ్బ తీయాలనుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించాలని చూస్తున్నారన్న ముఖ్యమంత్రి, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను బీజేపీ టార్గెట్ చేసిందన్నారు. గతంలో ఎన్నికల్లో ఓడించేందుకు ఈడీ, సీబీఐ ఉపయోగించేవారన్నారు. కాంగ్రెస్‌ను ఓడించే కుట్రకు బీఆర్ఎస్ కూడా బీజేపీకి మద్దతు ఇస్తోందన్న రేవంత్ రెడ్డి, అందరూ అప్రమత్తంగా ఉండి వారి కుట్రలను తిప్పికొట్టాలని స్పష్టం చేశారు.

# భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకువచ్చారు

(మొదటి పేజీ తరువాయి)
స్థిరాస్తి వ్యాపారంగా మార్చారని దుయ్యబట్టారు. వెంటనే నిషేధిత జాబితానుంచి భూములను తొలగించాలని డిమాండ్ చేశారు.
కమీషన్ల కోసమే నిషేధిత జాబితాలో పెట్టారు అన్ని రకాల అనుమతులు ఉన్న భూములను 22ఏ జాబితాలో పెట్టారని కిషన్? రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమేనని విమర్శించారు. భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి ఉందన్నారు. వక్ఫ్? ఆస్తులు తప్ప అన్ని భూములపై సీఎం రేవంత్ రెడ్డి కన్నేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని ఆర్ఆర్ రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చారని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. ఉద్యోగాలకు జీతాలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. 60 లక్షల ఎకరాలకు పైగా భూమిని 22ఏలో పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
నిషేధిత జాబితా నుంచి తక్షణమే తొలగించాలి భూ సంస్కరణల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి తీసుకొచ్చి లక్షలాది మందిని ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. నిషేధిత జాబితాలో నుంచి భూమి తీసేయాలంటే 30 శాతం కమిషన్ అడుగుతున్నారని ఆరోపించారు. 22ఏ ద్వారా రైతుల భూములు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్?లోని ఇళ్లు నిషేధిత జాబితాలో చేర్చారని దీనిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబం, కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ దోచుకుంటున్నారని విమర్శించారు. 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూములను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీపైన ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# జీవన్ జ్యోతి భీమా యోజన చెక్కు అందజేత



**టీ మీడియా, సెప్టెంబర్ 05 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో భాగంగా తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన సాహిదా బేగం కుటుంబానికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద మంజూరైన రెండు లక్షల రూపాయల బీమా చెక్కును టి జి బి గుమ్మడం బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకులు అందిస్తున్న బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ముఖ్యంగా తక్కువ ప్రీమియంతో కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే పి ఎం జె జె బి వై పి ఎం ఎస్ బి వై వంటి పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు కార్యక్రమంలో భాగంగా ప్రజలకు బీమా పథకాల ప్రయోజనాలు అర్హతలు నమోదు ప్రక్రియ తదితర అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి సర్పంచ్ నాగేష్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు సి శివుడు బి ఆంజనేయులు, బ్యాంకు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



**● తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి**

**టీ మీడియా, సెప్టెంబర్ 5 ,పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికశీ గా తనిఖీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ జనరల్ ఓపి రిజిస్టర్ డెలివరీ రిజిస్టర్ ఇన్ పేషెంట్ రిజిస్టర్ హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు అలాగే సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా రాకుండా ప్రతి మంగళవారం శుక్రవారం రోజు అందరూ డ్రై డే కార్యక్రమం నిర్వహించాలనీ వైద్య సిబ్బందికి చెప్పారు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ ఆఫీసర్ కొరత ఉన్నందున ఇద్దరిని నియమించాము తొందరలో కొత్త డాక్టర్ ను కూడా నియమిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ సుధారాణి ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్ నర్సింగ్ రావు హెల్త్ సూపర్వైజర్ పార్వతి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ ఫార్మసిస్ట్ కుమారి స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మీ ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)
సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు.

**సభలో ప్రశాంత వాతావరణం ఉండేలా**

సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి? ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.

**పూర్తి సహకారం అందిస్తాం**

సభ్యుల ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను ఒకరోజు ముందే అందించాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉభయ సభల సమావేశాలు ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థతకు నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వం తరఫున సమావేశాలకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# సీట్లు పెరిగితే 117

(మొదటి పేజీ తరువాయి)
మీ జిల్లాకు ఒకేసారి మూడు ఎమ్మెల్సీ పదవులను ఇచ్చామని, కేసీఆర్ సీఎం అయితే వాళ్ల కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చారని, తమ ప్రభుత్వంలో ఉద్యమకారుల పిల్లలకు పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అందరిలాగానే బీఆర్ఎస్ కార్యకర్తలకూ రేషన్‌కార్డులు, సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా అని సీఎం ప్రశ్నించారు. మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆర్ఎస్ కార్యకర్తలు వద్దన్నారా అని అడిగారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు.

**రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం**

వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్న రేవంత్ రెడ్డి నకిరేకల్ గడ్డ కాంగ్రెస్ అడ్డా అని వేముల వీరేశం నిరూపించారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉండాలని వీరేశం కోరారని అన్నారు. గత ప్రభుత్వం అమలుచేసిన ఏ పథకాన్ని అయినా రద్దు చేశామా అని అడిగారు. మీరు ఇచ్చిన పథకాలను మరింత మెరుగ్గా ఇస్తున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రైతులు అనేక రకాలుగా మోసపోయారని, చివరి విడత రైతుభరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని పేర్కొన్నారు. మీరు ఎగవేసిన రైతుభరోసా రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముంచి గద్దె దిగిపోయారని, వడ్ల కొనుగోలు, రైతుభరోసా, వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ ఇస్తున్నామని వెల్లడించారు.

**అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం**

నల్గొండ జిల్లా నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఆస్పత్రి మొత్తం తిరిగి పరిశీలించారు. ఆస్పత్రిలో అందించబోయే సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. రూ.345 కోట్లతో 12 రకాల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సమీకృత మండల కార్యాలయాల సముదాయ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

(మొదటి పేజీ తరువాయి)
గాయపడిన మరో ఇద్దరిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయారు. దీంతో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. మృతదేహాలను త్రిస్సూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదానికి గురైన కారు తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో ఉంది. దీంతో మృతులు తమిళనాడుకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. అనంతరం వారు దిండిగల్‌లోని పీఎస్ఎన్ఏ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులని నిర్ధరించారు. మృతులంతా దాదాపు 20 ఏళ్ల వయసున్న యువకులుగా అధికారులు తెలిపారు.

# అభివృద్ధి పనులపై అవగాహన లేని బాజపా




**టీ మీడియా, సెప్టెంబర్ 5 ,పెబ్బేరు :**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో కాంగ్రెస్ ఆద్వర్యంలో ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బా జ పా నాయకులు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని అది సరి కాదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు రేషన్ కార్డులు మహిళలకు ఉచిత బస్ గృహలక్ష్మి కింద విద్యుత్ అన్నదాత లకు సంక్షేమ పథకాలు వరి పై 500 బోనస్ విద్యాశాఖలో ప్రీ స్కూల్ లు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం బస్టాండు సీ సి బెడ్ పనులు నిర్మాణాల్లో వున్నాయని ప్రత్యక్షంగా చూడాలనీ అన్నారు మున్సిపాలిటీ ఎన్నికైన ఎనమిది నెలల్లోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్రా ఎల్ల రెడ్డి పట్టణ అద్యక్షుడు దయాకర్ రెడ్డి కౌన్సిలర్ లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెబ్బేరు వాసికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**టీ మీడియా, సెప్టెంబర్ 05 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ఎం పి పి ఎస్ చెంచువాడ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు డి చిన్న రాములు కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు స్కూల్ లో 40 మంది విద్యార్థుల నుంచి 136 కు పెంచినందుకు పాఠశాల మౌలిక వసతులు సమకూర్చినందుకు విద్యార్థుల విద్యాభివృద్ధి పాఠశాల అభివృద్ధి నూతన బోధనా పద్ధతుల అమలు విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయటంలో చేసిన విశేష కృషికి ఈ అవార్డు లభించింది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు .

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



▶▶| ఉత్తమ -ఉపాధ్యాయులకు పురస్కారాలు

**టీ మీడియా, సెప్టెంబర్ 5, ఆళ్లపల్లి :**
భారత మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఆళ్లపల్లి మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం (ఎం ఆర్ సి ) లో అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీకే. శాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యారంగ నిపుణులు మరియు వివిధ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అసమానంకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సీనియర్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, గౌరవప్రదమైనదని కొనియాడారు. ఎంఈఓ శాంతారావు , మర్కోడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. బాబులాల్ ప్రసంగిస్తూ... ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

విద్యాబోధనలో విశేష సేవలు అందిస్తూ, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు ఉపాధ్యాయులను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి, వారిని నిర్వాహకులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు కే మమతా రాణి ఏ జి హెచ్ ఎస్ అనంతోగు , ఇర్ప బాలకృష్ణ ఎస్ ఏ బయోసైన్స్ మర్కోడ్ ,వి కోటేశ్వరమ్మ ఎస్ ఏ ఫిజిక్స్ జెడ్ పి హెచ్ ఎస్ ఆళ్లపల్లి, కే శారదామని ఎస్ఏ ఫిజిక్స్ జెడ్పిహెచ్ఎస్ మర్కోడు, సిహెచ్ సుధారాణి ఎస్ ఏ సోషల్ కేజీబీవీ అల్లపల్లి, కే లాలయ్య ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఏపీఎస్ అనంతోగు ,టి నాగు ఎంపిపిఎస్ లొద్ది గూడెం జి కవిత ఎస్ జి టిఎంపీపీ ఎస్ వలసల బి ఈర్లాల్ ఎస్ జి టి జిపిఎస్ ఎలక బంధం ఏ స్వరూప జిపిఎస్ ఆర్ సి గుంపు. పైన తెలిపిన వారిని మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని ఉపాధ్యాయులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రధాన బాధ్యులు ఏ టీ ఏ రాష్ట్ర ముడిగ సమ్మయ్య, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగరాంబాబు, టి ఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హథీరాం , పి ఆర్ టి యు మండల బాధ్యులువీరన్న, టీఎస్ పి టి ఎఫ్ మండల అధ్యక్షులు, ఇస్లావత్ నరేష్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోతు భోజ్యా టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి, అగ్గి రామ కృష్ణ, మండల అధ్యక్షులు చందర్ రావు టి పి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ముత్తయ్య అన్ని పాఠశాలల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టాలెంట్ స్కూల్లో టీచర్స్ డే



**టిమీడియా, సెప్టెంబర్ 5,కురవి**
సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగాకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా టీచర్స్ డే నిర్హించారు.ఈసంధర్భంగాఉపాధ్యాయులనుసన్మానించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పురం భూపాల్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ పురం ప్రీతి రెడ్డి డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరము కూడా మా పాఠశాలలోని ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించుకోవడం జరుగుతుంది. భారతదేశ రెండవ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబర్ 5. 1962లో ఆయన రాష్ట్రపతి అయ్యాక, కొందరు విద్యార్థులు ఆయన పుట్టినరోజును జరుపుకోవాలని కోరగా.. ఆయన స్పందిస్తూ తన ఒక్కరి పుట్టినరోజు జరుపుకోవడం కంటే ఆ రోజును ఉపాధ్యాయుల సేవలకు గుర్తింపుగా జరపాలని కోరారు. అప్పటి నుండి ఈ రోజును టీచర్స్ డేగా నిర్వహిస్తున్నారు అని ఈ సందర్భంగా మా పాఠశాలల ఉపాధ్యాయ బృందంను సత్కరించు కోవడం ఎంతో సంతోషం గా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలేరు పాత కాల్వకు నీటి విడుదల

**టీ మీడియా, సెప్టెంబర్ 5, కూసుమంచి:**



రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఎట్టకేలకు శనివారం పాలేరు రిజర్వాయర్ నుండి పాత కాలువకు నీటి విడుదల చేశారు. రైతుల సాగునీటి అవసరమేర, విజ్ఞప్తి మేరకు స్పందించిన మంత్రి, సమస్యను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో కాల్వకు నీటి విడుదల చర్యలు చేపట్టారు. నీటి విడుదలతో కూసుమంచి నేలకొండపల్లి మండలాలకు చెందిన రైతుల వేలాది ఎకరాల సాగు పంటకి సాగునీరు అందనుంది. వరి పంటకు అవసరమైన సమయంలో నీరు అందేలా చర్యలు తీసుకోవడం పట్ల రైతులు మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు తెలిపి, హర్షం వ్యక్తం చేశారు.

# డిజిటల్ కాయిన్ పేరుతో దగా

▶▶| వెలుగు చూసిన 'కీబో' కుంభకోణం

▶▶| భారీ దోపిడీ వెనుక రాజకీయ బాబులు ?




**టీ మీడియా, సెప్టెంబర్ 5,ఆళ్లపల్లి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి మండలం మార్కోడు పరిసర ప్రాంతాల్లో డిజిటల్ కాయిన్/క్రిప్టోకరెన్సీ పేరుతో సాగిన ఒక భారీ ఆర్థిక మోసం కలకలం రేపుతోంది. "కీబో" అనే యాప్ ఆధారంగా రూపుదిద్దుకున్న ఈ నెట్‌వర్క్ మార్కెటింగ్ దగాలో చిక్కుకుని వందలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు తమ కష్టార్జితాన్ని పోగొట్టుకున్నారు. కేవలం రూ. 500 పెట్టుబడితో మొదలైన ఈ మాయాజాలం, మండల వ్యాప్తంగా విస్తరించి రూ. లక్షల దోపిడీకి దారితీసింది.ఈ క్రిప్టో వంచన చాలా పక్కా ప్రణాళికతో సాగింది. గ్రామీణ ప్రాంత ప్రజల అమాయకత్వాన్ని, డిజిటల్ సాక్షరత లేమిని నిర్వాహకులు ఆసరాగా చేసుకున్నారు.ఆర్గనైజర్లు బాధితుల స్మార్ట్‌ఫోన్లలో స్వయంగా 'కీబో యాప్'ను ఇన్స్టాల్ చేయించారు. ప్రారంభంలో రూ. 500 చెల్లిస్తే వేల రూపాయల విలువైన డిజిటల్ కాయిన్స్ వస్తాయని నమ్మించారు.రోజూ యాప్‌ను ఓపెన్ చేసి కొన్ని సెకన్ల పాటు ప్రకటనలు చూస్తే, కాయిన్స్ విలువ పెరుగుతుందని, అదనపు ఆదాయం ఖాతాల్లోకి వస్తుందని మాయమాటలు చెప్పారు.ఒకరి ద్వారా మరొకరిని చేర్పిస్తే అదనపు కమీషన్ వస్తుందని ఆశచూపి, ఊళ్లలోని ప్రతీ ఇంట్లోనూ ఈ యాప్‌ను వ్యాపింపజేశారు.బాధితులు తమకు రావాల్సిన డబ్బుల గురించి అడిగినప్పుడల్లా "వచ్చే నెల వస్తాయి", "రెండు నెలల్లో కాయిన్ రేటు పెరుగుతుంది", "మీరు పెట్టింది రూ. 500 మాత్రమే కదా, కొద్ది రోజులు ఆగితే కోట్లు వస్తాయి" అని చెప్తూ గడిచిన నాలుగేళ్లుగా మోసగిస్తూ వచ్చారు.

**రాజకీయ అండదండలు..**

ఈ కుంభకోణం వెనుక స్థానిక రాజకీయ ప్రభావం ఉన్న వ్యక్తులు, ప్రజాప్రతినిధుల ప్రమేయం ఉందనే బ బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నిర్వాహకులకు రాజకీయ అండదండలు ఉండటంతో బాధితులు వారిని నేరుగా నిలదీయలేకపోతున్నారు.పోలీసులకు ఫిర్యాదు చేస్తే తమపై ఎక్కడ కక్షసాధింపు చర్యలకు పాల్పడతారో అనే తీవ్ర భయాందోళనలో పేద ప్రజలు ఉన్నారు.కేవలం రూ. 500 మాత్రమే కదా అని ప్రతీ ఒక్కరూ మౌనంగా ఉండటాన్ని అవకాశంగా తీసుకుని, ఏజెంట్లు గ్రామాల వ్యాప్తంగా రూ. లక్షల సొమ్మును వసూలు చేసి జేబులు నింపుకున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి'
పేద ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేసిన సొమ్మును రికవరీ చేసి, బాధితులకు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.డిజిటల్ కాయిన్స్ పేరుతో జరుగుతున్న ఇటువంటి సైబర్ ఆర్థిక నేరాలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలని, అమాయక ప్రజలను ఈ క్రిప్టో భూతం నుండి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# సెమీకోర్ ల్యాబ్స్‌కు యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**టీ మీడియా, సెప్టెంబర్ 5,ఖమ్మం :**
స్థానిక స్వర్ణ భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక సెమీకోర్ ల్యాబ్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రతిభ కనబరచి ఆరుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతు భారతదేశంలో రెండు కేంద్రాలలో సేవలందిస్తున్న సెమీకోర్ ల్యాబ్స్‌లో తమ విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. క్వాల్‌కామ్, ఒన్‌ప్లస్ వంటి దిగ్గజ సంస్థలకు సెమీకండక్టర్, సర్క్యూట్ డిజైన్ వంటి ఆధునిక టెక్నాలజీలతో పాటు సాఫ్ట్‌వేర్ సేవలను అందించే సంస్థలో తమ విద్యార్థులు ఎంబెడెడ్ ఇంజనీర్, ఎడ్జ్ ఎ.ఐ ఇంజనీర్ వంటి ఉద్యోగాలు సాధించటం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 2.4 లక్షల నుండి 4.5 లక్షల వరకు వార్షిక వేతనంగా అందుతుందని తెలిపారు. శిక్షణాకాలం అనంతరం విద్యార్థుల ప్రతిభను అనుసరించి వేతన సవరణ జరుగుతుందని తెలిపారు. క్యాంపస్ ఎంపిక ప్రక్రియలో విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం,



ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలను పరిశీలించిన అనంతరం అర్హత సాధించిన ఆరుగురు విద్యార్థులను సంస్థ ఎంపిక చేసిందని కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్ మరియు ప్లేస్‌మెంట్ శిక్షణ అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్ తెలిపారు. 253 మంది విద్యార్థులు పాల్గొనగా ఆన్‌లైన్ అసెస్మెంట్, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్.ఆర్ ద్వారా చివరకు ఆరుగురిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెమీకోర్ ల్యాబ్స్ సీనియర్ హెచ్.ఆర్. పి. నరేంద్రతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా॥ యన్. సవిత, డా॥ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

▶▶| 1.50 కోట్లకు పైగా నిధుల వ్యయానికి ఆమోదం

**టి మీడియా, టీ మీడియా, సెప్టెంబర్ 5 ,ఖమ్మం రూరల్ :**
మున్సిపల్ కౌన్సిల్ పరిధిలోని వివిధ వార్డుల అభివృద్ధి పనుల కోసం రూ. 1.50 కోట్లకు పైగా నిధుల వ్యయానికి ఆమోదం తెలుపుతూ కౌన్సిల్ సాధారణ సమావేశంలో కీలక తీర్మానాలు చేశారు.శనివారం (సెప్టెంబర్ 5, 2026) మున్సిపాలిటీలోని 26వ వార్డు పెద్దతండలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. 59 తీర్మానాలకు ఆమోదం: ఎదులాపురం పట్టణ రూపురేఖలను మార్చేలా, స్థానిక వార్డుల అభివృద్ధి మరియు పరిపాలనకు సంబంధించిన మొత్తం 59 తీర్మానాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.





వ్యయం -- రూ. 1.50 కోట్లకు పైగా నిధులను మున్సిపాలిటీలోని 32 వార్డులలో కింది మౌలిక వసతుల కల్పన కోసం ఖర్చు చేయనున్నారు.అంతర్గత రహదారులు , డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం.తాగునీటి సరఫరాను మెరుగుపరచడం మరియు విద్యుత్ దీపాల ఏర్పాటు.పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి మరియు ప్రజలకు అవసరమైన ప్రజా సౌకర్యాల మెరుగుదల.ప్రభుత్వ పాఠశాలలు, పార్కుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధుల కేటాయింపు.)ఇటీవలే ఏర్పాటైన ఎదులాపురం మున్సిపాలిటీని ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో, కౌన్సిల్ సభ్యుల సమక్షంలో అత్యవసరమైన వార్డు సమస్యల పరిష్కారానికి ఈ వ్యయ ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ ప్రత్యేక సమావేశం మరికొన్ని అభివృద్ధి పనులకు ఆమోదం తెలుపుతూ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కౌన్సిలర్లు మున్సిపాలిటీ అధికారులు తతరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఉత్తమ ఐ ఈ ఆర్ సి ఉపాధ్యాయుడుగా శ్యామ్



**టీ మీడియా, సెప్టెంబర్5, చింతూరు:** చింతూరులోని –ఐఈఆర్సీ–భవిత సెంటర్ లో పనిచేస్తున్న శ్యాంసుందర్ బాబు ను ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎంపిక చేశారు. రంపచోడవరం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ద్వారా ప్రశంస పత్రంతో శ్యామ్ సుందర్ బాబు ను శనివారం సత్కరించారు. ప్రత్యేకశ్రద్ధతో బాగా అభివృద్ధి చేసి ఆకర్షణీయమైన బొమ్మల పేయింటింగ్స్ఏర్పాటు,పేరెంట్స్ కి డిసైరబుల్ కౌన్సెలింగ్ ఇవ్వడం, ప్రత్యేక అవసరాలుగల చిన్నారుల ఎన్రోల్మెంట్ పెంచడం,తదితర ప్రత్యేక శ్రద్ధతో పేరెంట్స్ లో పిల్లలపై శ్రద్ధ పెంచడం,. ప్రత్యేకావసరాల చిన్నారులకు ,తన సహోద్యోగి కుంజా.జయలక్ష్మి,కేర్ గివింగ్ వాలంటీర్ గంజి శారద సహకారంతోఒకటవ తరగతి నుండి భవితలో చదువుతు ప్రత్యేక శిక్షణ పొందుతున్న ప్రత్యేకావసరాల చిన్నారులు 2024–2025 విద్యాసంవత్సరం లో 10మంది,2025–2026 లో 08 మంది ప్రత్యేకావసరాల చిన్నారులను 10వ తరగతి ఉత్తీర్ణులను గావించడమే గాక వారిని ఇంటర్మీడియట్ కోర్సులో జాయిన్ చేయించడం జరిగింది.డి ఈ ఓ జి.శ్రీరామమూర్తి రంపచోడవరంలో అప్రీసియేషన్ సర్టిఫికెట్, మెమెంటో,శాలువా తో సన్మానించడం జరిగింది.వృత్తి ధర్మంలో అంకితభావానికి చింతూరు శ్యామ్ నిదర్శనమని యంఈఓ గుండం.వెంకటేశ్వర్లు తెలియజేసారు.

# ఆదర్శ గ్రామ నాయకత్వ శిక్షణ

**⏭|ఎంపికైన సింగరేణి సర్పంచ్ వీరప్రతాప్**



**టీ మీడియా,సెప్టెంబర్5,సింగరేణి(కారేపల్లి):** సర్పంచ్లను విలువలతో కూడిన సమర్థవంతమైన గ్రామ నాయకులుగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న విలువల ఆధారిత సామర్థ్య పెంపు,శ్రేయస్సు కార్యక్రమానికి సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ఎంపికయ్యారు.ఖమ్మం జిల్లా నుంచి ఈ ప్రత్యేక శిక్షణకు పది మంది సర్పంచ్లను ఎంపిక చేయగా,వారిలో సింగరేణి మండలం నుంచి వీరప్రతాప్కు అవకాశం దక్కింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీస్ విద్యా సంస్థ సహకారంతో సర్పంచ్ల కోసం ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. హైదరాబాద్లోని గచ్చిబౌలి శాంతి సరోవర్లో సెప్టెంబర్ 6న ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది.ఈ మేరకు ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి జి.వినోద్కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.గ్రామ పాలనలో సర్పంచ్ల పాత్రను మరింత సమర్థవంతం చేయడంతో పాటు వారిలో నైతిక విలువలు,నాయకత్వ లక్షణాలు,పరిపాలనా సామర్థ్యం,ప్రజలతో సమన్వయం,నిర్ణయ సామర్థ్యం,వ్యక్తిగత శ్రేయస్సు,మానసిక ప్రశాంతత పెంపొందించడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశం.ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ పారదర్శకంగా పాలన సాగించడం, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం వంటి అంశాలపై శిక్షణలో అవగాహన కల్పించనున్నారు.జిల్లాలోని వివిధ మండలాల నుంచి పది మంది సర్పంచ్లను ఈ కార్యక్రమానికి ఎంపిక చేయగా,సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ఎంపిక కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.శిక్షణలో పొందే అవగాహన,నాయకత్వ మెళకువలు గ్రామాభివృద్ధికి మరింత దోహదపడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం



**⏭|10న సభకు పెద్దఎత్తున తరలిరావాలి**

**⏭|ఈ జేపీసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ ఏలూరి**

**టీ మీడియా,సెప్టెంబర్5, ఖమ్మం:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, మహిళా ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న హైదరాబాద్లో నిర్వహించనున్న భారీ ఉద్యోగుల బహిరంగ సభను విజయవంతం చేయాలని టీజీఈ జేపీసీ రాష్ట్ర చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.హైదరాబాద్లో ఈనెల 10వ తారీఖున జరగనున్న ఉద్యోగుల సభకు మద్దతుగా టీజీఈ జేపీసీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో, జిల్లా చైర్మన్ శ్రీ గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో భారీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, మహిళా ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి టీజీఈ జేపీసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సమావేశం అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడారు. మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ముందుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని, ఉద్యోగుల ఉద్యమాలకు ఖమ్మం జిల్లా ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.

ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగమని, ఉద్యోగులు––ప్రభుత్వం కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చావ రవి, దామోదర్ రెడ్డి, సదానంద గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,కొంగర వెంకటేశ్వరరావు, కొనిదెన శ్రీనివాస్, మోదుగు వేలాద్రి, అమరనేనీ రామారావు, పుల్లయ్య, కృష్ణ చైతన్య భార్గవ్, సుబ్బయ్య, పరిష పుల్లయ్య, కళ్యాణం నాగేశ్వరరావు, గోపీచంద్, వేణు, శ్రీమతి ఏసుపాదం, రమణ యాదవ్, బిక్కు వెంకటరమణ, కోటి లింగయ్య, వెంకటేశ్వర్లు, బెజ్జంకి ప్రభాకర చారి, తాళ్లూరి శ్రీకాంత్, కట్ట శేఖర్, టిపిటిఎఫ్ విజయ్, ఎలమద్ది వెంకటేశ్వర్లు, హరికృష్ణ కోణార్, కొమరగిరి దుర్గాప్రసాద్, జెడ్ఎస్ జైపాల్, దుర్గ భవాని, పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్.కె. రంజాన్, ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, పెద్దినేని రాధాకృష్ణ, బుస చంద్రశేఖర్, కోటపాటి రుక్మారావు, అస్లాం, గుర్రం శ్రీనివాసరావు, విజయ, రాధికా రెడ్డి, కోమలి,వీరన్న, కృష్ణ, మున్సిపల్ సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, జి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారుగ

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**⏭|ఎంఈఓ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుక**

**టీ మీడియా,సెప్టెంబర్05,సింగరేణి(కారేపల్లి):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి మండలంలోని వివిధ పాఠశాలల్లో విశిష్ట సేవలందిస్తున్న ఏడుగురు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి శనివారం ఘనంగా సన్మానించారు.మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా నువ్వుల రామకృష్ణ (భౌతికశాస్త్రం,జడ్పీహెచ్ఎస్ పేరుపల్లి),ఏ.అప్పారావు (బయోసైన్స్,జడ్పీహెచ్ఎస్ మాణిక్యారం),సీహెచ్. కనకరాజు (స్కూల్ అసిస్టెంట్––సోషల్,జడ్పీహెచ్ఎస్ బాజుమల్లాయిగూడెం),ఏ. జయరమణి (స్కూల్ అసిస్టెంట్––తెలుగు),ఎం. బాల్సింగ్ (ఎస్జీటీ,ఏహెచ్ఎస్ ఉసిరికాయలపల్లి),జి. అచ్చమ్మ(ఎంపీపీఎస్ రంగురాళ్లబోడు),రాంబాబు (ఏహెచ్ఎస్ రేలకాయలపల్లి)లను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈఓ దుగ్గిరాల జయరాజు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.విద్యాబోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ,నైతిక విలువలు,సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్యామ్లాల్,వి.మంగీలాల్, బి.మంగీలాల్,ఏ.వీర్య,ఎం. రాములు,మల్లం హరీష్,పీఎస్ కారేపల్లి ప్రధానోపాధ్యాయులు కొండం రమేష్,లావుడియా లక్ష్మణ్,ఎల్.లక్ష్మణ్తో పాటు ఉపాధ్యాయులు,సీఆర్పీలు,మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పుస్తక నిక్షిప్త కేంద్రం ప్రారంభం



**టీ మీడియా,సెప్టెంబర్5,చింతూరు:** చింతూరు మండలం జువ్విగూడెం గ్రామంలో పుస్తక నిక్షిప్త కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతూరు ఐటీడీఏ పీఓ శుభం నొక్వాల్, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ హాజరై రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పుస్తక నిక్షిప్త కేంద్రం అభివృద్ధి కోసం చింతూరు ఐటీడీఏ పీఓ శుభం నొక్వాల్ రూ.20,000 విలువైన చెక్కును అందజేశారు.అలాగే జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక నిక్షిప్త కేంద్రం పక్కనే ఉన్న పాఠశాల చుట్టూ రూ.12,500 ఖర్చుతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు, యువత మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు, యువతకు పుస్తకాలు అందుబాటులో ఉండేలా ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. విద్యార్థులు పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని, జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చింతూరు గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్, లైబ్రేరియన్ మంగేటి గంధరాజులు, ఎంపీడీవో శ్రీనివాస్ దొర, వీఆర్పురం సబ్స్టాఫ్ సత్యారపు నాగరాజు, కుంజా శ్రీను,కుంజా బాలకృష్ణ ,బొక్కిలి రాంబాబు,పసుపులేటి సల్మాన్ రాజు,గ్రామస్తులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## బూతులను సందర్శించిన బా జ పా జిల్లా కార్యదర్శి



**టీ మీడియా, సెప్టెంబర్ 05 పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ పరిధిలోనీ చెనిమిళ్ళ గ్రామం బూతు లో ఎస్ ఐ ఆర్ ఎన్నికల సంఘం ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తామన్నారు ఈ క్యాంపును సందర్శించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు క్రాంతి నాయుడు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రెండో దశ ఎస్ఐ ఆర్ లు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త పాల్గొని నియోజకవర్గ మొత్తంలో 74 000 మంది తప్పులకి నోటీసులు రావడం జరిగింది ప్రతి ఒక్క ఓటు కాపాడుకోవాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తలపై ఉన్నది అదేవిధంగా అన్ మ్యాపింగ్ కింద 12000 మంది నియోజకవర్గంలో ఉన్నారు కావున ప్రతి ఒక్కరు తమ యొక్క ప్రూఫ్ ను చూపించుకొని ప్రతి నోటీస్ కి సమాధానమిచ్చి చివరి ముసాయిదా ఓటర్ జాబితాలో తమ పేర్లు వచ్చే విధంగా చూడాలని బిజెపి కార్యకర్తలకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్ బిజెపి దళిత మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ గంధం శివ భూత్ అధ్యక్షుడు పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి వేడుకలు



**టీ మీడియా,సెప్టెంబర్ 5, కూసుమంచి:** కూసుమంచి మండలం, అగ్రహారం గ్రామం ( ఎస్సీ కాలనీ ) లో శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట 16వ రోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. గ్రామంలో హోమం, ప్రత్యేక పూజలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు విశిష్ట వేద పండితులు, (పూజారుల) వేద మంత్రోచ్చారణల మధ్య వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో అగ్రహారం గ్రామ సర్పంచ్ మల్లెల స్వాతి – ఉపేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, 16 రోజుల ముగింపు వేడుకల్లో భాగంగా ఆలయ పాలక మండలి సభ్యులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు కిన్నెర స్వాతి వెంకట్, కిన్నెర మంగమ్మ, బుర్ర రాధాకృష్ణ, బుర్ర వెంకన్నలతో పాటు , కమిటీ సభ్యులు బుర్ర సాయిలు, బుర్ర సూరయ్య, బుర్ర క్రాంతి కుమార్ బిప్రత్యూష, బుర్ర రామమూర్తి, కడారి వెంకన్న, పచ్చిగొల్ల బిక్షం, బాలుగురు నాగరాజు, బుర్ర రాణి – కృష్ణయ్య, నవ శక్తి యూత్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని భక్తులు ప్రజలకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# వెయ్యి ఏళ్ల చరిత్ర- 100 ఏళ్ల వెనక్కి



 మురుగు కాలువలోకి మున్సిపల్ ట్యాప్ నీరు



చెత్తతో ఖాళీ స్థలం

**● సత్తుపల్లి మున్సిపాలిటీలో సమస్యల తిష్ట**

**టి మీడియా, సెప్టెంబర్ 5, సత్తుపల్లి ప్రతినిధి:**

వెయ్యి ఏళ్ల చరిత్ర కలిగిన తెలంగాణ లోని సత్తుపల్లి ప్రాతం2005- 06లో నగర పాలక సంస్థ గా. 2019 లో గ్రేడ్ 3మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది. పేరు గొప్ప అందుకు అనుగుణంగా నేటి పాలకు ల పని తీరు లేక వందేళ్ల వెనక్కి అభివృద్ధి వెళ్ళింద అనే విధంగా మారింది. జనం జ్వరాలు తో ఆస్పత్రి లు బిల్లు లు చెల్లించ లేక కన్నీళ్ల పర్యాతరం అవుతున్నారు. అందుకు కారణం అయిన ఖాళీ స్థలాల్లో చెత్త, కాలువల్లో సిల్ట్ కూడా తొలగించే స్థితిలో లేరు. అయ్యా గారి పేట లోని బీసీ హాస్టల్ రోడ్ లో ఒకే స్థలం లో గ్రౌండ్ ఫ్లోర్ లోని భద్రాద్రి బ్యాంక్ కి ఇంటి నెంబర్ 4-138 పేరుతో అనుమతి లు వచ్చాయి. అదే భవనం లోని మొదటి అంతస్తు లో ఉన్న లవ్ లీ బ్లడ్ బ్యాంక్ కి ఇంటి నెంబర్ 4-138/ూ పేరుతో అనుమతులు ఉన్నయి.ఈ ఇంటి నంబర్ 4-138/ఖ గా రికార్డుల్లో ఉంది. దీనిలో పెద్ద ట్విస్ట్ ఉంది. పన్ను బాకీ కూడా ఉంది. అక్రమ అనుమతుల ట్విస్ట్ లు అనేకం ఉన్నాయి. పై ఇంటి నంబర్ ప్రక్కనే ఉన్న సూపర్ మార్కెట్ అనుమతులు పై కూడా అనుమానాలు ఉన్నయి.

**అధ్వానంగా రహదారులు**

పట్టణంలోని పలు ప్రాంతాల్లో రహదారులు గుంతలమయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు నిలిచి ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధుల అభివృద్ధిపై కూడా అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**డ్రైనేజీ సమస్య తీవ్రం**

కొన్ని కాలనీల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైకి వస్తోంది. దీంతో దుర్వాసనతో పాటు దోమల బెడద పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని చెబుతున్నారు.

**పారిశుధ్యంపై ఫిర్యాదులు**

చెత్త సేకరణ, చెత్త తరలింపు వ్యవస్థను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడంతో పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ పెంచాలని కోరుతున్నారు.

**తాగునీటి కోసం ఇబ్బందులు**

పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. వేసవిలో సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండటంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**వీధి దీపాలు.. చీకటి సమస్య**

పలు వీధుల్లో వీధి దీపాలు పనిచేయకపోవడంతో రాత్రివేళ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రాత్రి సమయంలో బయటకు రావడానికి భయపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

( కార్యాలయం కేంద్రంగా అక్రమాలు మరో కదనం లో)



## ఉత్తమ ఉపాధ్యాయినులుగా కేజీబీవీ సింగరేణి టీచర్లు




**టీ మీడియా,సెప్టెంబర్05,సింగరేణి(కారేపల్లి):**

ఉపాధ్యాయ దినోత్సవం,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని కేజీబీవీ సింగరేణికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయినులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు.పాఠశాలలో గణితం బోధిస్తున్న ఎం.స్వాతి,ఇంగ్లీష్ బోధిస్తున్న జి.అన్నపూర్ణ,హిందీ బోధిస్తున్న ఎండీ.షాహిన్ సుల్తానా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపిక కావడం విశేషం.విద్యాబోధనలో చూపుతున్న అంకితభావం,విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఒకే కేజీబీవీ నుంచి ముగ్గురు ఉపాధ్యాయినులు జిల్లా స్థాయి అవార్డులకు ఎంపిక కావడంపై మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు,కేజీబీవీ సింగరేణి స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య లు అభినందనలు తెలిపారు.భవిష్యత్తులోనూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పాయం దుర్గారావు మరణం తీరని లోటు

**● ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**టి మీడియా, సెప్టెంబర్ 5,అశ్వరావుపేట:**

మండలానికి చెందిన ప్రముఖ ఆదివాసీ నాయకుడు పాయం దుర్గారావు ఖమ్మం రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దుర్గారావుపార్థివదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి శవ పంచనామా పనులు దగ్గరుండి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... పాయం దుర్గారావు మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటు అని, ఆయన ప్రజల కోసం చేసిన సేవలు మరవలేనివని కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ,ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యాన్ని చెప్పారు.



## గోదావరిలోకి దూకిన కుటుంబం

**టి మీడియా, సెప్టెంబర్ 5, యలమంచిలి :**

అప్పుల బాధ తాళలేక ఓ కుటుంబం గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యకు యత్నించింది. ఈ ఘటన పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడ బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. తణుకుకు చెందిన నంబూరు శ్రీనివాస్, పద్మిని దంపతులు స్థానికంగా కిరాణా, పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తుంటారు.వ్యాపారం అంతంత మాత్రంగానే సాగుతుంది. దీంతో అప్పుల ఒత్తిడి పెరగడంతో కుమారుడు (16), కుమార్తె (12)తో కలిసి దంపతులు శనివారం తెల్లవారుజామున చించినాడ బ్రిడ్జి పైనుంచి నదిలోకి దూకారు. ఈ ఘటనలో జాలర్లు పద్మినిని రక్షించగా, శ్రీనివాస్?తో పాటు ఇద్దరు పిల్లలు గల్లంతయ్యారు. అపస్మారక స్థితిలో ఉన్న పద్మినిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా గల్లంతైన వారి కోసం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**10 రోజుల వ్యవధిలోనే**

శ్రీనివాస్ సొంతూరు భీమవరంలోని మత్స్యపురి కాగా 20 ఏళ్ల క్రితం తణుకు వచ్చి స్థిరపడ్డారని స్థానికులు తెలిపారు. కుమారుడు పాలిటెక్నిక్ మొదటి సంత్సరం, కుమార్తె స్థానిక ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు. ఇదిలా ఉండగా మరోవైపు ఇటీవలే తణుకు మండలం వేల్పూరుకు చెందిన దంపతులు అదే ప్రాంతంలో గోదావరిలోకి దూకిన ఘటనలో భర్త మృతి చెందగా, భార్య ఆచూకీ నేటికీ లభ్యం కాలేదు. 10 రోజుల వ్యవధిలో మరో కుటుంబం అదే ప్రాంతంలో నదిలోకి దూకడంతో స్థానికంగా విషాదం నెలకొంది.



# బాల్యవివాహాల నిర్మూలనలో ఉపాధ్యాయుల కీలక పాత్ర




**● ఏఐడీ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్‌లి**

**టీ మీడియా సెప్టెంబర్ 5, ముదిగొండ :**

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కేజీబీవీ న్యూ లక్ష్మీపురం నందు ఏఐడి సేవా సంస్థ మరియు కేజీబీవీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐడీ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు.బాల్యవివాహాల నిర్మూలనలో అతి గొప్ప మైలురాయి చేరుకున్నామని అన్నారు. గత కొంతకాలంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ తో కలిసి యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ క్షేత్రస్థాయిలో బాల్యవివాహాల నిర్మూలనకు నిరంతరం పనిచేస్తుందని అన్నారు. నిఅనంతరం ఉపాధ్యాయునులందరినీ శాలువా పూలమాలలతో సత్కరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు ఈ సందర్భంగా బాలబాలలందరూ బాల్యవివాహానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ షీ టీం కానిస్టేబుల్ కిరణ్ కేజీబీవీ ప్రత్యేక అధికారినిఇందిరా,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# లద్దాఖ్‌లో సింధు నదిపై తొలి రాక్ చెక్‌డ్యామ్

**● సిమెంట్ లేకుండానే సహజ రాళ్లతో నిర్మాణం**

**టి మీడియా ,సెప్టెంబర్ 5 , ఢిల్లీ బ్యూరో :**

చల్లటి ఎడారిగా పేరున్న లద్దాఖ్ నేలపై నీరు అంటే కేవలం జీవనాధారం కాదు. అది భవిష్యత్తు. మంచుతో కప్పుకున్న పర్వతాలు, కఠినమైన వాతావరణం మధ్య సింధు నది మాత్రం ఈ ప్రాంతానికి జీవనాడిలా ప్రవహిస్తోంది. అయితే నది ఉన్నంత మాత్రాన దాని నీరు రైతుల పొలాలకు చేరడం లేదు. పుష్కలంగా నీరు అందుబాటులో ఉన్నా, దాన్ని నిల్వ చేసి, అవసరమైన చోటుకు మళ్లించే వ్యవస్థ లేకపోవడమే ప్రధాన సమస్య. ఇప్పుడు వ్యవసాయానికి నీటి కొరతను తగ్గించే దిశగా కీలక ముందడుగు పడింది. సింధు నదిపై ఉప్పీ ప్రాంతంలో భారత్? రాక్ చెక్‌డ్యామ్‌ను నిర్మించింది. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్‌లో సింధు నదిపై ఈ తరహా నిర్మాణం చేపట్టడం ఇదే తొలిసారి. సిమెంట్‌ను ఉపయోగించకుండా సహజంగా లభించే భారీ రాళ్లు, బండరాళ్లను అమర్చి నిర్మించిన ఈ చెక్‌డ్యామ్ వల్ల నదిలో నీటిమట్టం దాదాపు 10 అడుగుల మేర పెరిగింది. దీంతో సమీపంలోని వ్యవసాయ భూములకు నీటిని మళ్లించడం సులభమైంది.



**నదీ ప్రవహిస్తున్నా నీటి ఇబ్బందులు?**

లద్దాఖ్?లో వ్యవసాయం ప్రకృతితో నిరంతం పోరాటం లాంటిది. చలి, పొడి వాతావరణం, పరిమిత సాగుభూమి వీటిన్నింటికీ తోడు నీటి లభ్యత మరో సవాలు. ముఖ్యంగా వసంకాలంలో విత్తనాలు వేసే సమయంలో రైతులకు సాగునీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. అయితే ఆ సమయంలో సింధు నదిలో నీటి ప్రహవాం, నదీగర్భం స్థాయి కారణంగా పొలాలకు నీటని పంపింగ్? చేయడం అనేక ప్రాంతాల్లో కష్టంగా మారుతోంది. ముఖ్యంగా నది లోతైన, ఇరుకైన లోయల గుండా ప్రవహించే ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. నదిలో నీరు ఉన్నప్పటపికీ దాన్ని వ్యవసాయ భూములకు మళ్లించేందుకు అవసరమైన స్థాయిలో నీటిమట్టం లేకపోవడం రైతులకు ఇబ్బందిగా మారుతోంది. ఉప్పీ వద్ద నిర్మించిన చెక్‌డ్యామ్ ఈ సమస్యను కొంతవరకు అధిగమించేలా రూపొందించారు.

# నేపాల్ వరదలు

**● 11 రోజుల తర్వాత సజీవంగా మరో ఇద్దరు**

**● కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్**

**టి మీడియా ,సెప్టెంబర్ 5 , ఢిల్లీ బ్యూరో :**

నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరదలు, కొండచరియల విరిగిపడటంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విపత్తు సంభవించి 11 రోజులు గడిచినా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసేందుకు భద్రతా బలగాలు, అంతర్జాతీయ రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ క్రమంలో శనివారం ఇద్దరిని సజీవంగా రక్షించడం ఆశలు రేకెత్తించింది. ఒక విదేశీయుడిని అపర్ త్రిశూలీ-1 జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి బయటకు తీసుకురాగా, మరో మహిళను నువాకోట్ జిల్లా బిదూర్‌లో కాపాడారు. మరోవైపు వరదల్లో ఇప్పటివరకూ మృతి చెందిన వారి సంఖ్య 1,344కు చేరింది.భోటేకోశీ వరదల ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న అపర్ త్రిశూలీ-1 ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న ఓ విదేశీయుడిని నేపాల్ సైన్యం సజీవంగా బయటకు తీసింది. రెస్క్యూ అనంతరం అతడిని హెలికాప్టర్ వద్దకు తరలించి వైద్య సిబ్బంది ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఇదే సమయంలో నువాకోట్ పట్టణంలో.., ధ్వంసమైన ఒక ఇంటి నుంచి చండికా శ్రేష్ట అనే 64ఏళ్ల వృద్ధురాలిని సహాయ సిబ్బంది ప్రాణాలతో బయటకు తీశారు. మెరుగైన వైద్యం కోసం ఆమెను హెలికాప్టర్‌లో కాఠ్‌మాండ్ తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న వృద్ధురాలిని దుప్పటిలో చుట్టి ఇంటి నుంచి బయటకు మోసుకెళ్తున్న దృశ్యాలను నేపాల్ సైన్యం సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. ఇప్పటికే శుక్రవారం త్రిశూలీ-3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి ఇద్దరు నేపాలీలను సజీవంగా బయటకు వచ్చారు.

**20 హెలికాప్టర్లతో సహాయక చర్యలు**

నేపాల్ సైన్యం సుమారు 20 హెలికాప్టర్లను సహాయక చర్యలకు వినియోగిస్తోంది. నువాకోట్, రసువా జిల్లాల్లో గాలింపు, రక్షణ, సహాయక సామగ్రి పంపిణీ నిరంతరం కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణం, ప్రమాదకరమైన పర్వత ప్రాంతాలు, వరదలకు దెబ్బతిన్న హెలిప్యాడ్‌ల కొరత ఉన్నప్పటికీ హెలికాప్టర్లు సహాయక చర్యలు నిర్వహిస్తున్నాయి. నువాకోట్‌లో ఉప్పొంగిన టాడీ నదిపై తాత్కాలిక తాడు వంతెన నిర్మించేందుకు సైనిక ఇంజినీరింగ్ బృందాలు పనిచేస్తున్నాయి.